# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 42 పేజీలు - 6 ఆదివారం 05 జనవరి 2025


## పోలవరంతో తెలంగాణకు ముప్పుపై ఐఐటీ హైదరాబాద్‌తో అధ్యయనం..!

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి4:** ఏపీలో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణపై పడే ప్రభావంపై ప్రభుత్వం అధ్యయనం చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు అధ్యయనం బాధ్యతలను ఐఐటీ హైదరాబాద్‌కు అప్పగించింది. నీటి పారుదలశాఖ ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పోలవరం నిర్మాణం నేపథ్యంలో రాష్ట్రంపై ప్రభావం ఎంత మేరకు పడుతుందో తెలుసుకునేందుకు ఐఐటీ హైదరాబాద్ బృందంతో నివేదిక తయారు చేయించాలని సీఎం ఆదేశించారు. నెల రోజుల్లోగా సమగ్ర నివేదిక తయారు చేయాలని చెప్పారు. ఐఐటీ హైదరాబాద్ బృందంతో కో ఆర్డినేషన్ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని సూచించారు.



## వ్యవసాయ భూములకే రైతు భరోసా

- 2వేలు పెంచుతూ...ఎకరాకు 12 వేలు ఇవ్వాలని నిర్ణయం
- భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు కూడా సాయం
- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సాయం
- వ్యవసాయేతర భూములకు భరోసా లేదని స్పష్టీకరణ
- జనవరి 26 నుంచి పథకాల అమలుకు నిర్ణయం
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సిఎం రేవంత్

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి4:** తెలంగాణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం' అమలు కానుంది. రైతు భరోసా కింది వ్యవసాయ భూములు ఎకరాకు ఏటా 12వేలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో వ్యవసాయేతర భూములను మినహాయించారు. రాళ్లు,రప్పలు, కొండలు, రోడ్లో పోయిన భేములు, క్రషర్లు నిర్వహిస్తునన భూములు, ప్రభుత్వం సేకరించిన భూములు ఉన్నాయి. కేబినేట్ సమావేశంలో తీసుకున్న ఈ కీలక నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించారు. గత ప్రభుత్వ నిర్ణయాలు సమీక్షించుకుంటే పోతే కెసిఆర్

వివరాలు 2లో

## ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని కాంగ్రెస్



- గ్రామాల నుంచి పట్టణలకు పెరిగిన వలసలు
- గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉంది
- గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 04:** వెనకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను గత ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోలేదని ప్రధాని మోడీ విమర్శించారు. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగాయన్నారు. ఫలితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిపోయిందన్నారు. సమాజంలో ఎన్నో మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉందని ప్రధాని నరేంద్ర మోడీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజ సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలే గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయని చెప్పుకొచ్చారు. ఇక, మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ సర్కార్ కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం

వివరాలు 2లో

## కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్ళీ వస్తాయి

- చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలకలో ఓడిపోయాం
- ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయంగా మారింది
- సిఎం చేతకాని తనం బయపడుతోంది
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ వ్యాఖ్యలు



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి4:** కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్ళీ వస్తాయని ..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అతి విశ్వాసం, చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయాం.. అన్నారు. ఏడాది అయినా కేసీఆర్ జపం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రం దివాలా తీసిందని చెప్పే ముఖ్యమంత్రి.. పరిపాలన చేతకాకే మాట్లాడుతు న్నాడని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి, మంత్రులకి సత్సంబంధాలు లేవని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ అప్పుల పాలు

వివరాలు 2లో

## హైడ్రా మరో కీలక నిర్ణయం

- సమస్యలు పరిష్కరించేందుకు హైడ్రా గ్రీవెన్స్




**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి4:** హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది. సమస్యలను పరిష్కరించేందుకు హైడ్రా గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేశారు. ఎల్లుండి (జనవరి 6) నుంచి హైడ్రా ప్రధాన కార్యాలయం బుద్ధ భవన్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ తొలిసారిగా ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదు స్వీకరించనున్నారు. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఫిర్యాదులను హైడ్రా చీఫ్ స్వీకరించనున్నారు. అలాగే వారం రోజుల్లో హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నారు. సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రానుంది. హైడ్రా పీఎస్ ఏర్పాటుపై రేపు (ఆదివారం) అధికారికంగా ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులను 10 రోజుల్లోపు పరిష్కరించేలా నిర్ణయం తీసుకున్నారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల ఫిర్యాదులపై హైడ్రా స్పెషల్ ఫోకస్ పెట్టింది. న్యాయ వివాదాలు లేకుండా పకడ్బందీగా ఫిర్యాదులను పరిష్కరించాలని హైడ్రా నిర్ణయించింది. హైడ్రా మరో ముందడుగు వేసింది. ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించేందుకు హైడ్ర గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేసింది. ఇకపై హైడ్రా గ్రీవెన్స్ ప్రతీ సోమవారం ఉండనున్నట్లు సమాచారం. దీంతో పాటు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హైడ్రా పోలీస్‌స్టేషన్ కూడా సంక్రాంతికి ప్రారంభంకానుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఇకపై హైడ్రాకు సంబంధించిన కార్యకలాపాలు పూర్తిగా కూడా హైడ్రా పోలీస్‌స్టేషన్ ద్వారా నిర్వహించేందుకు వీలుగా హైడ్రా కమిషన్ రంగనాథ్ నిర్ణయం తీసుకున్నారు. సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్‌స్టేషన్ ద్వారా సేవలను అందుబాటులో ఉంచనున్నాయి. ఈ నేపథ్యంలో హైడ్రా గ్రీవెన్స్‌కు సంబంధించి ఫిర్యాదులను స్వీకరించేందుకు అన్ని శాఖల అధికారులు గ్రీవెన్స్‌లో పాల్గొననున్నారు. బుద్ధభవన్‌లో జరుగనున్న ఈ గ్రీవెన్స్‌లో ముఖ్యంగా నాలాలు, చెరువులు, ఇతర ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదులు ఏవి వచ్చినా సరే న్యాయపరంగా ఇబ్బందులు కాకుంగా వారం నుంచి పది రోజుల్లోపు ఫిర్యాదుదారులు ఇచ్చిన కంప్లైంట్‌లను క్లియర్ చేసే విధంగా హైడ్రా ఓ ప్రణాళికను

వివరాలు 2లో

## ఎప్పటికప్పుడు ఉద్యోగ ఖాళీల భర్తీ...

- 'ఫైర్' డ్రైవర్ల పాసింగ్ అవుట్ పరేడ్‌లో ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు


2లో

## చైనాలో హెచ్‌ఎంపీవీ వైరస్ వ్యాప్తి

- ఫ్లూ లక్షణాలు ఉంటే మాస్క్ ధరించాల్సిందే



2లో

## బీసీ సంక్షేమ శాఖ బడ్జెట్‌పై మంత్రి పొన్నం సమీక్ష...

- బీసీ సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ శాఖాపరమైన బడ్జెట్ సన్నాహక సమావేశం



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి4:** గత బడ్జెట్ లో బీసీ సంక్షేమ శాఖ ప్రతిపాదనలు, అమలు తదితర వాటిపై బీసీ సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ బడ్జెట్ పై శాఖాపరమైన సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో అధికారులను బడ్జెట్ కి కేటాయించే అంశాలపై తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. బీసీ సంక్షేమ శాఖ లో అమలు చేస్తున్న పథకాలను చేయూత ద్వారా వాటికి కేటాయించే బడ్జెట్ ప్రతిపాదనల పై పలు సూచనలు చేశారు. ఇప్పటికే ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు పెంచిందని దానిని మెనూ ప్రకారం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. జూన్‌లో పాఠశాలలు

వివరాలు 2లో

## తొలి జాబితాను విడుదల చేసిన బీజేపీ పార్టీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, 04:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ తొలి జాబితాను విడుదల చేసింది. ఎన్నికల్లో పోటీ చేసే 29 మంది అభ్యర్థులను ప్రకటించింది. ఈ మేరకు ఫస్ట్ లిస్ట్‌ను శనివారం రిలీజ్ చేసింది. న్యూ ఢిల్లీలో ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు పోటీగా మాజీ ఎంపీ పర్వేశ్ వర్మను బరిలోకి దింపింది. ఇక ఇటీవలే ఆప్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరిన ఢిల్లీ మాజీ మంత్రి కైలాశ్ గెహ్లాట్‌కు తొలి జాబితాలో చోటు దక్కింది. ఆయన్ని బిజ్వాసన్




స్థానం నుంచి పోటీకి దింపింది. కరోల్‌బాగ్ నుంచి దుశ్యంత్ చౌటాలా, రాజౌరీ గార్డెన్ నుంచి మాజిందర్ సింగ్, గాంధీ నగర్ నుంచి అరవిందర్ సింగ్ లవ్లీ పోటీ చేయబోతున్నారు.

## ప్రజాప్రతినిధుల క్వార్టర్లకు నోటీసులు

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి4:** ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న ప్రజాప్రతినిధులకు తెలంగాణ అసెంబ్లీ అధికారులు నోటీసులు ఇచ్చారు. క్వార్టర్స్ ఖాళీ చేయాలంటూ నోటీసులు జారీ చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు హైదర్‌గూడలోని కొత్త క్వార్టర్స్ కేటాయిస్తామని అధికారులు వెల్లడించారు. ఇప్పుడున్న క్వార్టర్స్ ప్రాంతంలో కాన్స్టిట్యూషనల్ క్లబ్ నిర్మించబోతున్నట్లు, అందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి తలసాని , మాజీ ఎంపీ అంజనీ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా అన్ని క్వార్టర్స్‌కు నోటీసులు ఇచ్చారు. ఎమ్మెల్యేలు, ఎంపీలతోపాటు క్వార్టర్స్‌లో ఉన్న పలు షాపులకు సైతం అధికారులు నోటీసులు జారీ చేశారు.

## చైనాలో హెచ్‌ఎంపీవీ వైరస్ వ్యాప్తి

**- ఫ్లూ లక్షణాలు ఉంటే మాస్క్ ధరించాల్సిందే**




**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి4:** చైనాలో హెచ్‌ఎంపీవీ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఫ్లూ లక్షణాలు ఉన్నవారు మాస్క్ ధరించాలని వైద్యారోగ్య శాఖ సూచించింది. ఇప్పటివరకు రాష్ట్రంలో హెచ్‌ఎంపీవీ వైరస్ కేసులు నమోదు కాలేదని వైద్యారోగ్య శాఖ తెలిపింది. జలుబు, దగ్గు లక్షణాలు ఉన్నవారు సమూహాలకు దూరంగా ఉండాలని సూచించింది. హెచ్‌ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (అఆఅ) ప్రకారం.. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారిన పడే అవకాశాలు ఎక్కువ.

## హైడ్రా మరో కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించినట్లు తెలుస్తోంది. గత నెలలోనే హైడ్రా గ్రీవెన్స్ ప్రారంభంకావాల్సి ఉంది. కొంత ఆలస్యమైనప్పటికీ కూడా హైడ్రా గ్రీవెన్స్‌తో పాటు హైడ్రా పోలీస్‌స్టేషన్ అందుబాటులోకి రానుంది. డీఎస్పీ స్థాయి అధికారి, ఎస్పీ స్థాయి అధికారితో పాటు సీఐలు, ఎస్ఐలు కూడా హైడ్రా పోలీస్‌స్టేషన్‌లో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండనున్నారు. చెరువుల ఆక్రమణలు, నాలాల కబ్జాలు, కుంటల కబ్జాలపై ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా తక్షణమే పరిష్కరించాలని హైడ్రా నిర్ణయించింది. హైడ్రా ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు ఐదువేలకు పైగా ఫిర్యాదు వచ్చాయి. ఇందులో అత్యధికంగా నగర శివారుల ప్రాంతాలైన మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌ల నుంచి ఎక్కువగా వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాలకు సంబంధించి స్థానిక ఎమ్మార్వోలు, రెవెన్యూ సిబ్బంది గ్రీవెన్స్‌లో పాల్గొనే అవకాశం ఉంది. వారు హాజరుకానిపక్షంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమాచారం ఇవ్వనున్నారు. మరోవైపు ఆక్రమణలపై హైడ్రా మరింత దూకుడుగా ముందుకు పోతోంది. ఇటీవల కాలంలో ఖాజాగూడ, మల్కాజ్‌గిరిలో ఆక్రమణలను హైడ్రా కూల్చివేసింది. హైడ్రా వద్దకు వస్తే తప్పకుండా సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఫిర్యాదుదారుడు అనుకోవాలనే ఉద్దేశంతో హైడ్రా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది.

## పచ్చిరొట్ట ఎరువుల ప్రోత్సాహానికి సాయం

**- కేంద్రాన్ని కోరిన మంత్రి తుమ్మల**

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి4:** పచ్చిరొట్ట ఎరువుల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. అన్ని రాష్ట్రాల వ్యవసాయశాఖ మంత్రులతో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల హాజరయ్యారు. 53,617 మెట్రిక్ టన్నుల సోయా సేకరించినట్లు తుమ్మల వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... వచ్చే ఐదేళ్లలో 4లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ విస్తరణ చేస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ గెలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని అన్నారు. పసుపు, మిర్చి పంటకు మద్దతు ధర ప్రకటించాలని కోరారు. రైతులకు పరిహారం చెల్లించేలా విత్తన చట్టసవరణ చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. కాగా తెలంగాణ కేబినెట్ సమావేశం శనివారం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ భేటీ అయింది. రైతుభరోసా విధివిధానాలను కేబినెట్ ఖరారు చేసింది. కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు. భూమిలేని పేదలకు భృతి, సన్నబియ్యం పంపిణీపై చర్చించారు. టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణపై చర్చించారు.

## ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

చేసేందుకు సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరం. ఇక, కరోనా సమయంలో భారత్‌లోని మారుమూల గ్రామల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నామని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇక, డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను మారుమూల గ్రామాలకు అనుసంధానం చేశామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను పొందుతున్నారని చెప్పుకొచ్చారు. అలాగే, పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగు నీరు, మౌలిక వసతులు అందిస్తున్నాం.. పీఎం-కిసాన్ పథకం ద్వారా, రైతులకు కేంద్ర ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల ఆర్థిక సహాయం అందిస్తుంది.. అలాగే, తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల వల్ల గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిపోయిందని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య అంతరం పెరుగుతూనే ఉందని ప్రధాని ఆవేదన వ్యక్తంచేశారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయన్నారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరమని పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో భారత్‌లోని మారుమూల ప్రాంతాల ప్రజలు ఆ మహమ్మారిని ఎలా ఎదుర్కొంటారని ప్రపంచ దేశాలు అనుమానం వ్యక్తంచేసినట్లు మోదీ పేర్కొన్నారు. కానీ తమ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుందన్నారు. డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను గ్రామాలకు అనుసంధానించామని వెల్లడించారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను సైతం పొందుతున్నారన్నారు. పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు, మౌలిక వసతులు అందిస్తున్నామని మోదీ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల మూలంగా గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిందని వెల్లడించారు.

## వ్యవసాయ భూములకే రైతు భరోసా

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబం వెయ్యేళ్లు జైలులో మగ్గాల్సి ఉంటుందని అన్నారు. అందువల్ల గతంలో జరిగిన తప్పిదాల జోలికి పోకుండా ఇప్పుడు స్పష్టమైన విధానంతో ముందుకు వెళుతున్నామని కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మంత్రి వర్గ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వివరించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26నుంచి దీనిని అమలు చేస్తామని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. 'తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి నూతన సంవత్సరంలో మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా ఇస్తాం. ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ పథకానికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' అని నామకరణం చేశాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేస్తాం' అని సీఎం ప్రకటించారు. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా పథకం వర్తింప జేస్తామని స్పష్టం చేశారు. ఇందులో అనుమానాలకు తావులేదన్నారు. ఇదే సందర్భంలో సాగు చేయని భూములకు రైతు భరోసా ఇవ్వమని కూడా స్పష్టం చేశారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం అమలు చేస్తామని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో శనివాతెలంగాణ కేబినెట్ భేటీ అయ్యింది. ఈ సమావేశంలో రైతు భరోసా విధివిధానాలకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చిన నివేదికపై మంత్రి మండలి సుధీర్ఘ చర్చించింది. దీనితో పాటు పలు కీలక నిర్ణయాలకు మంత్ర మండలి ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను సీఎం మీడియాకు వెల్లడించారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి ఏటా రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. భూమి లేకున్న రైతు భరోసా ఇస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. భూమిలేని కుటుంబాలకు ఏడాదికి రూ.12వేలు ఇస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట భూమిలేని కుటుంబాలకు సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు. కొత్త రేషన్ కార్డులు అందజేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రూ. 10 వేల నుంచి రూ. 12 వేలకు రైతు భరోసా పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. జనవరి 26 నుంచి కొత్త పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతు భరోసా ఇవ్వమని తేల్చిచెప్పారు. గుట్టలు, రోడ్లు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా ఇవ్వమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు. భూమిలేని పేదలకు భృతి, సన్నబియ్యం పంపిణీపై చర్చించారు. టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణపై చర్చించారు. ఫిబ్రవరి నుంచి సన్నబియ్యానికి కేబినెట్ ఆమోదించింది. టూరిజం పాలసీకి తెలంగాణ కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆంక్షలు లేని రైతు భరోసాకు ఆమోదం తెలిపింది. సంక్రాంతి కానుకగా రైతు భరోసా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. పంచాయతీరాజ్‌లో 508 కారుణ్య నియామకాలు చేపడుతున్నట్లు తెలిపింది. కొత్త గ్రామ పంచాయతీలకు కేబినెట్ ఆమోదించింది.

## కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్ళీ వస్తాయి

(మొదటి పేజీ తరువాయి)

చేసింది తప్పుడు ప్రచారం చేశారు.. పదేండ్లలలో నాలుగు లక్షల కోట్లు తాము అప్పులు చేస్తే, ఏడాదిలో లక్ష ముప్పై వేల కోట్లు అప్పులు చేశారని తెలిపారు. ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయం అయ్యిందని కేటీఆర్ పేర్కొన్నారు. పిచ్చోడి చేతిలో రాయి అయ్యింది తెలంగాణ పరిస్థితని తెలిపారు. తన మీద ఆరు తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపే ప్రయత్నం చేశారు.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై కొట్లాడాలని కేటీఆర్ తెలిపారు. ఈ సంవత్సరంలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేసి కమిటీలు వేసుకుందామన్నారు. ఆరు గ్యారంటీలలో అర గ్యారంటీ అమలు అయ్యిందా అని ప్రశ్నించారు. రెండు లక్షల రుణమాఫీ అమలు.. వందశాతం అమలు అయితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలో చెప్పానని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు పరిపాలన చాతనవడం లేదు.. సాతగాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు రెగ్యులేషన్ కోసం ఎదురు చూస్తున్నారు.. నాలుగు లక్షల పెళ్ళిలు అయ్యాయి గానీ కళ్యాణలక్ష్మీ ఇవ్వలేదని ఆరోపించారు. 7500 రైతుబంధు కాదు.. 75 పైసలు ఇవ్వలేదని తెలిపారు. రైతు ప్రమాణపత్రం కేసీఆర్ హయంలో అడుగలేదు.. రైతుబంధు ఇచ్చామని కేటీఆర్ చెప్పారు. 12 ధఫాలలో రూ. 80వేల కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. రైతులని బదనం చేసే కుట్ర జరుగుతుంది.. రైతులని దొంగలాగా చిత్రికరించే కుట్ర జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగం, ఐటీ ఉంటే రైతు బంధు కట్ అంటున్నాడని.. సీఎం అంటే కట్టింగ్ సీఎం అయ్యారని విమర్శించారు. మరోవైపు.. కాళేశ్వరంని బదనం చేశారు.. మేడిగడ్డకి పర్రె పడడం కాదు.. రేవంత్ రెడ్డి బుర్రకి పర్రె పడ్డదని దుయ్యబట్టారు. కాళేశ్వరం పగుళ్ళు కాంగ్రెస్ కుట్రనేనని తెలిపారు. కోటిన్నర ఎకరాలకి నీళ్ళు ఇవ్వాల్సి వస్తుంది కాబట్టే కాళేశ్వరంని బాగు చేయడం లేదని కేటీఆర్ పేర్కొన్నారు.

## తెలియకుండానే తెలుగు అంతరించే ప్రమాదం

- ప్రాథమిక స్థాయి వరకు తెలుగులోనే బోధన
- తెలుగులో కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు
- సినిమా పేర్లు తెలుగులో ఉండాల్సిందే
- ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో కిషన్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి4:** మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలోనే విద్య ఉండాలని సూచించారు. హైదరాబాద్‌లో రెండో రోజు ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర తెచ్చిన కొత్త విద్యా విధానాన్ని రాష్ట్రాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో జరగాలని డిమాండ్ చేశారు. సినిమాల పేర్లు కూడా తెలుగులోనే ఉండాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సమాఖ్య మహాసభలకు హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని నిర్వహకులు సన్మానించారు. మాట్లాడటం, రాయడం ద్వారానే భాషను పరిరక్షించగలమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. పిల్లలతో రోజూ బాల సాహిత్యం చదివించాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిజిటల్ విభాగంలో తెలుగు భాష క్రోఢీకరించి భావితరాలకు అందించాలన్నారు. డిజిటల్ రంగంలో మాతృ భాష అభివృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలని పేర్కొన్నారు. 'వికీపీడియాలో తెలుగు వ్యాసాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కథలు, వ్యాసాలు ఆడియో రూపంలో అందుబాటులో ఉన్నాయి. తెలుగు కనుమరుగు కాకముందే పరిరక్షించు కోవాలన్నారు. బోధనా భాషగా ప్రాచుర్యంలోకి తేవాలి. పాలన, అధికార వ్యవహారాలు తెలుగులో జరగాలి. కొత్త సాంకేతికత, కార్యక్రమాలను మాతృభాషలోనే చేపట్టాలి. వాడుక భాషలో 30 శాతమే తెలుగు ఉంది. 70 శాతం ఆంగ్ల పదాలే ఉన్నాయి. మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి కనినిస్తోందని అన్నారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలో విద్య ఉండాలి. కేంద్రం తెచ్చిన కొత్త విధానాన్ని అమలు చేయాలి. ప్రాంతీయ భాష పరిరక్షణకు పెద్దల సహకారం కావాలి. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో ఉండాలి. కోర్టు తీర్పులు, సినిమాల పేర్లు తెలుగులో ఉండాలని కిషన్ రెడ్డి అన్నారు.

## ఎప్పటికప్పుడు ఉద్యోగ ఖాళీల భర్తీ...

- 'ఫైర్' డ్రైవర్ల పాసింగ్ అవుట్ పరేడ్‌లో ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి4:** రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలోని 'టీజీ ఫైర్ సర్వీసెస్, సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ ఇన్సిట్యూట్ 'లో శనివారం జరిగిన 196 మంది డ్రైవర్ ఆపరేటర్ల పాసింగ్ అవుట్ పరేడ్ కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 'గత పదేళ్లుగా నిలిచిపోయిన ఉద్యోగాల భర్తీని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తిరిగి పట్టాలెక్కించింది. భర్తీ ప్రక్రియలో ఏర్పడిన న్యాయపరమైన ఇబ్బందులను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ నియామక పత్రాలను అందజేస్తున్నాం. ఈ విషయంలో మా ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుంది. హెూంశాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయడంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారు' అని పేర్కొన్నారు. 'అగ్నిమాపక శాఖా సిబ్బంది సేవలు అభినందనీయం. ముఖ్యంగా ఖమ్మంలో వరదలు తలెత్తినప్పుడు వీరు కీలకంగా వ్యవహరించారు. ఎక్కడ విపత్తు తలెత్తినా మేమున్నామంటూ రంగంలోకి దిగి ప్రజల ప్రాణాలను కాపాడుతున్నారు. అన్నగా.. పెద్దన్నగా నిలుస్తున్నారు' అని ప్రశంసించారు. ' ఏడాది వ్యవధిలోనే అగ్నిమాపక శాఖకు సంబంధించిన విభాగాల్లో 878 మందిని రిక్రూట్ చేశాం. రాబోయే రోజుల్లో ఈ శాఖను మరింత బలోపేతం చేస్తాం. అగ్నిమాపక శాఖ సిబ్బందిపై గురుతర బాధ్యత ఉంది. విపత్తులు తలెత్తినప్పుడు ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ముందుండాలి' అని సూచించారు. '4 నెలల కఠోర శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన 196 మంది డ్రైవర్ ఆపరేటర్లకు అభినందనలు ఉద్యోగాల్లో చేరిన తర్వాత నీతి, నిజాయితీగా వ్యవహరించాలి. మీ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి. ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలి' అని సూచించారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ దయానంద్, హెూంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్తా, ఫైర్ డీజీ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ శాఖ బడ్జెట్‌పై మంత్రి పొన్నం సమీక్ష...

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభం అయ్యేలోపు వారికి అందించే యూనిఫామ్స్ , పుస్తకాలు ఇతర వస్తువులు అందించాలన్నారు. బీసీ గురుకుల పాఠశాలలకు నూతన భవనాల కోసం ప్రతిపాదనలు పెట్టాలన్నారు. ఇప్పటికే గీతా కార్మికుల కోసం 10 వేల మందికి కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ జరిగిందని దానిని అధిక మొత్తంలో పెంచుతామన్నారు. ఇప్పటికే సికింద్రాబాద్ లో ఏర్పాటు చేసిన విధంగా మోడ్రన్ దోభిఘట్ లు ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కుల వృత్తులకు ప్రాధానత్య ఇవ్వాలని సూచించారు. కుల వృత్తులకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. కుమ్మరి వృత్తి వారి నుండి అధునాతన వస్తువులు మట్టి పాత్రలు కప్స్ , వాటర్ బాటిల్స్ తయారు చేసి మట్టి పాత్రల పై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ నెల 17 వ తేదిన మరోసారి సమావేశాన్ని ఏర్పాటు చేసి వివిధ ప్రతిపాదనల పై మరోసారి చర్చించనున్నారు.సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్,కమిషనర్ బాల మాయాదేవి ,గురుకుల సెక్రటరీ సైదులు ఇతర బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# విద్య వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

తొలి అక్షరం/గణపురం: విద్యా, వైద్య రంగాలను ప్రభుత్వం రెండు కళ్లుగా భావించి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మండలంలోని బిసి, మోడల్, కెజిబివి పాఠశాలలలో విద్యార్థులకు దుప్పట్లు, రగ్గులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున హాస్టల్లో ఉన్న విద్యార్థులు స్నానాలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నారని గీజర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని సంక్షేమ, మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇటీవల తాను సాయంపేట బాలుర వసతి గృహంలో బస చేసినపుడు హాస్టల్ విద్యార్థులు చలి నీళ్లతో స్నానాలు చేయలేక పోతున్నామని వేడి నీళ్లు ఐపోయించాలని కోరారని తెలిపారు. ఇట్టి సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా అన్ని సంక్షేమ అధికారులతో సమావేశం నిర్వహించి మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రతిపాదనలు ఇవ్వాలని నివేదికలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులు చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయక ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. మీ సమస్యలు అన్ని తీరుస్తాం మీరు బాగా చదవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచినట్లు తెలిపారు. అన్ని సంక్షేమ హాస్టళ్లలో మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని, ఎవైనా సమస్యలు ఉంటే తనకు తెలియచేయాలన్నారు. విద్యుత్, కిచెన్, మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు, మైదానం చదును వంటి అన్ని పనులను చేపడతామని స్పష్టం చేశారు. జంగేడు పాఠశాల చుట్టు ప్రక్కల బెల్ట్ షాపులు న్నాయని, వాటి వల్ల విద్యార్థులకు ఇబ్బందిగా ఉందని తెలుపగా తక్షణమే మార్చుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే కట కటాలను పంపిస్తామని ఎంత మాత్రం ఉపేక్షించబోమని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం





10 వేల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 55 వేల పోస్టు లను భర్తీ చేసామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని రాష్ట్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలు నుండి ధరలకు అనుగుణంగా మెస్, డైట్ చార్జీలు పెంచలేదని గ్రహించి డైట్, మెస్ ఛార్జీలు పెంచినట్లు తెలిపారు. విద్యార్థులకు విద్యార్థి దశలోనే పోషకాలతో కూడిన ఆహారం అందించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ ప్రభుత్వానికి మీరందరూ కుటుంబ సభ్యులేనని, మీ తల్లిదండ్రులు కాయకష్టం చేస్తూ మేము పడిన ఇబ్బందులు, బాధలు తమ పిల్లలు పడకూడదని కష్టనష్టాలను భరిస్తూ తమ పిల్లలు ప్రయోజకులు చదివిస్తున్నారని, వారి ఆశలను, ఆశయాలను మీరు నెరవేర్చే స్థాయికి మీరు ఎదగాలని సూచించారు. ఐఏఎస్, ఐపీఎస్, న్యాయవాదులు, వైద్యులు, సాఫ్ట్వేర్లు, సైంటిస్టులు, ఉపాధ్యాయులుగా, ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు సేవ చేయాలని సూచించారు. లక్ష్యాన్ని ఎంచుకుని కృషి, పట్టుదలతో చదవాలని చదువుకోవడానికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని పేర్కొన్నారు.ప్రభుత్వం మీ పట్ల పేరెంట్స్ బాధ్యత తీసుకుంటుందని తెలిపారు. మీకు ఎలాంటి లోటు లేకుండా ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో సమాంతరంగా రాణించాలని సూచించారు. మీరు చేయాల్సిందల్లా ఒక్కటే చదువుకోవడమేనని ఆయన తెలిపారు. మీకు సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత నేను తీసుకుంటానని, చదవాల్సిన బాధ్యత మీపైన ఉందన్నారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... విద్యార్థులు దృష్టి కి తెచ్చిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధానిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ వసతి గృహాల్లో ని విద్యార్థులకు వేడి నీటికొరకు గీజర్స్, సురక్షిత మంచినీటి కొరకు ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అన్ని సంక్షేమ హాస్టళ్ల విద్యార్థుల కు రగ్గులు, దుప్పట్లు అందిస్తున్నట్లు తెలిపారు. కామన్ మెనూ అమలు చేస్తున్నామని, జంగేడు కెజిబివి పాఠశాలల్లో అల్పాహారం చేశామని చాలా బావుందని, ఇలానే నాణ్యత పాటించాలని తెలిపారు. నిరంతరం తనిఖీలు చేస్తామని ఏదైనా సమస్య ఉంటే తనకు తెలియచేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి విద్యాశాఖ అధికారి రాజేందర్ బీసీ సంక్షేమ అధికారి శైలజ కౌన్సిలర్లు, ఆయా మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్లకు కనీస వేతనం 18000 ఇవ్వాలి

**- రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతకు సీతక్కకు వినతిపత్రం అందజేత**





తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్04: కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికలో ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేసి ఆశా వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ఈరోజు షాద్నగర్కు వచ్చిన శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో క్యాంపు కార్యాలయంలో మంత్రికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఎన్ రాజు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఆశ వర్కర్లను నమ్మించి మోసం చేసిందని ఆయన గత ప్రభుత్వాన్ని విమర్శించారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం క్యాబినెట్ సమావేశాలలో ఆశ వర్కర్ల గురించి అంగన్వాడీల గురించి మధ్యాహ్న భోజన కార్మికుల గురించి గ్రామపంచాయతీ కార్మికుల గురించి చర్చించి కార్మికులకు సమానం పనికి సమానం వేతనం వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు కార్యక్రమంలో సిఐటియు ఆశా వర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి మరియు నాయకులు సునీత లలిత రాధిక కేతన పావని షకీలా సుమలత సునీత పుష్ప శ్రీదేవి విజయ తదితరులు పాల్గొన్నారు జిల్లా ఉపాధ్యక్షులు బీస సాయిబాబు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్. రైతు సంఘం నాయకులు పద్మా రెడ్డి సిఐటియు నాయకులు రాయి కంటి గోపాల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ఆసర్ల మౌనిక బీరప్ప



తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి, బోడుప్పల్ జనవరి 04: శనివారం రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆసర్ల మౌనిక బీరప్ప, ఉపాధ్యక్షురాలు పాలేపు నాగలక్ష్మి కోటేష్, తదితరులు ఉన్నారు.

## 5 డివిజన్లో సీసీ రోడ్లను పరిశీలించిన సింగిరెడ్డి

తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి, బోడుప్పల్ జనవరి 04: బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వెస్ట్ బీమ్ రెడ్డి నగర్ కాలనీ హనుమాన్ టెంపుల్ దగ్గర నూతనముగా వేస్తున్న సిసి రోడ్లను పరిశీలించిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఐదవ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతలో రాజీ లేకుండా ఎటువంటి అలసత్వం జరగకుండా రోడ్లు వేయాలని కాంట్రాక్టరకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## షాప్లో దొంగతనంపై పిర్యాదు

తొలి అక్షరం/కోరుట్ల జనవరి 4: మెట్ పల్లి పట్టణానికి చెందిన చాడ శ్రీనివాస్ గత కొద్ది రోజులుగా పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో మారుతీ కిరణం షాప్ నడిపిస్తున్నాడు రోజులాగే శుక్రవారం రాత్రి షాప్ మునివేసి వెళ్లి తిరిగి శనివారం ఉదయం షాప్ తీయడానికి వెళ్లగా షాప్ షట్టర్ తాళం పగులగొట్టి ఉంది లోపల సామాను చిందర వందరగా ఉంది అందులోని 2000 రూపాయలు ఎవరో గుర్తు తెలియని దుండగులు ఎత్తుకు పోయినట్లుగా ఉంది మరియు నా షాప్ సమీపంలో నే చిలుమంతుల ఉమా మహేశ్వర్ కి చెందిన కృష్ణ ప్రియా కిరాణా షాప్ వి కూడా షట్టర్ తాళాలు ఎవరో గుర్తు తెలియని దుండగులు తాళాలు పగులగొట్టి అందులో ఉన్న 1500 రూపాయల నగదు దోచుకెళ్లారని పిర్యాదు చేశారు.

## ది న్యూ మాంటిసోరి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**● ముఖ్య అతిథులుగా చైర్మన్, డైరెక్టర్ ఎర్ర జగన్ మోహన్ రెడ్డి,ఊర్మిళ దంపతులు**



తొలిఅక్షరం/నర్సంపేట, జనవరి 4: నర్సంపేట పట్టణంలోని స్థానిక మాంటిసోరి పాఠశాల ప్రధానో పాధ్యాయులు కుంభం రాజ పాపిరెడ్డి ఆధ్వర్యంలో నూతన పాఠశాల క్యాలెండర్ నీ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా,ది న్యూ మాంటిసోరి పాఠశాల చైర్మన్ ఎర్ర జగన్ మోహన్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథిలుగా హాజరై నూతన ది న్యూ మాంటిసోరి క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎర్ర జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..సుదీర్ఘ అనుభవం మరియు మంచి అర్హత గల ఉపాధ్యాయుల బృందంచే నూతన విద్య విధానాలను కొనసాగిస్తూ..నర్సంపేట పట్టణంలో విద్యార్థుల అభ్యున్నతి కై పాటుపడుతూ విజయపథంలో దూసుకుపోతున్న మాంటిసోరి ఉపాధ్యాయ బృందానికి,పాఠశాల నిర్వహణకు సహాయ సహకారాలను అందిస్తున్న పాఠశాల తల్లిదండ్రులకి, విద్యార్థిని,విద్యార్థులకి నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలియజేయడం తో పాటు నూతన పాఠశాల క్యాలెండర్ ను ఆవిష్కరించడంజరిగింది. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుంభం రాజా పాపిరెడ్డి,డైరెక్టర్ ఎర్ర ఊర్మిళ,కుంభం రజినిపాపిరెడ్డి,సామ్యూల్ మోరిస్, సారంగం,బోనగిరి సుధాకర్, గన్నోజుప్రవీణ్, జయలక్ష్మి, లావణ్య,మమత, కాపరబోయిన మాధవి,చైతన్య, శ్రుతి,సుస్మిత, మౌనిక,హారిక,సరిత,మాదారపు శ్రీనివాస్,విజేందర్,తదితర ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే, మురళి నాయక్..

తొలి అక్షరం/నెల్లికుదురు,జనవరి 4: నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతరాజు రాములు మృతి చెందగా ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పార్థివ దేహాన్నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శని వారం విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిజేశారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలు ఆదుకుంటుందని అదేవిధంగా మనో ధైర్యంతో ముందుకెళ్లాలని అధైర్య పడవద్దని ఈ సందర్భంగా కుటుంభానికి భరోసా ఇచ్చారు.కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేసిన వారిలో మాజీ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని సత్యపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, ఎ ఎం సి డైరెక్టర్, మల్లేశం, మాజీ ఎంపీటీసీ నజీమ్, శివ, సుమన్, యుగేందర్, గౌస్, సుధాకర్ మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

**● జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సరిత**






తొలి అక్షరం/నర్సింహులపేట, జనవరి04: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని తొర్రూర్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మట్ట సరిత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైనజడ్జి సరిత మాట్లాడుతూ.. బాలికలకు చట్టాలపై అవగాహన కలిగి ఉంటే ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. అన్యాయాలు అక్రమాలు అరాచకాలనుంచి తమను తాము కాపాడుకునేందుకు రాజ్యాంగం అనేక హక్కులు, రక్షణలు కల్పించిందన్నారు. ఫోక్స్ యాక్ట్, లైంగిక వేధింపులు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, విద్య హక్కు చట్టం తదితరు అంశాలపై జడ్జి అవగాహన కల్పించారు. విద్యార్థులు లక్ష్యం ఎంచుకొని దాని సహకారానికి అంకితభావంతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోస్థానిక ఎస్సై మాలోతు సురేష్, పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపల్ శేఖర్, న్యాయవాది తలారి గౌస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట 3వ వార్డ్లో పలు పెండింగ్ పనుల పరిశీలన

**● దాదాపుగా 15 లక్షల ఎస్టిమేషన్ ● గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన పనులను పూర్తి చేస్తాం ● ఎమ్మెల్యే దొంతి సహకారంతో అభివృద్ధి ● టిపిసిసి సభ్యులు పెండం రామానంద్**

తొలి అక్షరం/నర్సంపేట, జనవరి 4: నర్సంపేట పట్టణానికి చెందిన వల్లబ్ నగర్ ఎస్సీ కాలనీలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల శిధిలా వ్యవస్థకు చేరుకున్న కమ్యూనిటీ బిల్డింగ్ ను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సూచన మేరకు కమ్యూనిటీ హాల్ బిల్డింగును పరిశీలించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ.. మూడో వార్డులోని ఎస్సీ కాలనీలో గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో శిథిలమైన కమ్యూనిటీ బిల్డింగ్ పట్టణ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ తో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. కమ్యూనిటీ బిల్డింగ్ ప్లాస్టిక్, కాంపౌండ్,టాయిలెట్స్,కరెంట్ కు, దాదాపు 15 లక్షల అంచనాతో ఎస్టిమేషన్ వేయించడం జరిగిందని. మిషన్ భగీరథ వల్ల వార్డులో పాడైన రోడ్లను వెంటనే నిర్మాణం చేపట్టాలని మిషన్ భగీరథ ఏఈ తో ఫోన్లో మాట్లాడడం జరిగిందని పేర్కొన్నారు. ఎస్సీ కాలనీలో పాడైన రెండు బోరింగ్ పంపులను రిపేర్ చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని వారు మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు బీరం భరత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళి,బీరం భాస్కర్ రెడ్డి, మంచినీళ్ల నాగరాజు,అంగోతు బాలు,మంచినీళ్ల కృష్ణమూర్తి, సముద్రాల సదానందం, నాళ్ళంరవికిషన్,తాడబోయిన ప్రశాంత్, గోనెల భాస్కర్,కోమాండ్ల మధు, తప్పేట్ల రాము,సముద్రాల శ్రీనివాస్,వద్నాల అరవిందలు పాల్గొన్నారు.



# సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

● ముఖ్య అతిధిగా స్కూల్ కరస్పండెంట్ మరియన్న



**తొలి అక్షరం/దంతాలపల్లి జనవరి 04:** దంతాలపల్లి మండల కేంద్రంలో గల సెయింట్ మేరీస్ E/M హైస్కూల్ విద్యార్థులు మరియు సిబ్బంది కలిసి భారతీయ సంఘ సంస్కర్త మరియు విద్యావేత్త అయిన సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఆమె అద్భుతమైన జీవితం మరియు వారసత్వానికి పాఠశాల సంఘం నివాళులు అర్పించారు.ఒక ప్రత్యేకమైన మరియు హృదయపూర్వక సంజ్ఞలో, పాఠశాలలోని ఉపాధ్యాయులు మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని జరుపుకోవడానికి చొరవ తీసుకున్నారు, వారి మహిళా సహోద్యోగులను శాలువాలతో సత్కరించి వారికి బహుమతులు అందజేశారు. ఈ ఆలోచనాత్మక చర్య ఉపాధ్యాయ సిబ్బందిలో ఉన్న స్నేహానికి మరియు గౌరవానికి నిదర్శనంగా నిలిచింది.కరస్పాండెంట్ మరియన్న మాట్లాడుతూ మహిళా టీచర్ల కృషి, అంకిత భావాన్ని, భావి తరాల ఆలోచనలను తీర్చిదిద్దడంలో వారు చేస్తున్న అవిశ్రాంత కృషిని కొనియాడారు. ఆమె మాటలను ప్రిన్సిపాల్ క్రాంతి ప్రతిధ్వనించారు, సావిత్రిబాయి పూలే జీవితం, సమయాల గురించి స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు.సామాజిక అన్యాయంపై సావిత్రిబాయి చేసిన సాహసోపేత పోరాటాన్ని, విద్యారంగంలో ఆమె చేసిన కృషిని ప్రిన్సిపాల్ క్రాంతి కొనియాడారు . అతను ఆమె జీవితం నుండి ప్రేరణ పొందేందుకు మరియు వారి స్వంత సాధనలలో శ్రేష్ఠత కోసం ప్రయత్నించడానికి విద్యార్థులను ప్రేరేపించాడు.ఈ వేడుకలు సావిత్రీబాయి పూలే వారసత్వానికి తగిన నివాళి మరియు విద్య మరియు సాంఘిక సంస్కరణ యొక్క ప్రాముఖ్యతను గుర్తుకు తెచ్చాయి. సెయింట్ మేరీస్ E/M హైస్కూల్‌లోని విద్యార్థులు మరియు సిబ్బంది తమ సంఘంలో సానుకూల ప్రభావం చూపాలనే కొత్త నిబద్ధతతో స్ఫూర్తిని పొంది, ఉత్సాహంగా కార్యక్రమం చేపట్టామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ క్రాంతి, ఉపాధ్యాయులు,కిరణ్, జీవన్,రాములు, ఉపాధ్యాయినీలు మాధవి, స్వరూప, నజ్మా, స్రవంతి మరియు సిబ్బంది. పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో సోషల్ టాలెంట్ టెస్ట్




**తొలి అక్షరం/పాపన్నపేట జనవరి 04:** మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లో తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో టాలెంట్ టెస్ట్ ను ఈరోజు నిర్వహించడం జరిగింది.ఈ టాలెంట్ టెస్ట్ కు సంబంధించిన ప్రశ్నపత్రాల సీల్డ్ కవర్ ను మండల విద్యాధికారి నీల కంఠం గారి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. తెలుగుమీడియం ప్రథమ స్థానం టి.సంజన, నాగసన్ పల్లి ద్వితీయ స్థానం డి .విశాల్, జడ్పీ హెచ్ ఎస్ వెంకటయపల్లి, తృతీయ స్థానం .జి . సుజాత, జడ్పీ హెచ్ ఎస్ (బాలురు )నర్సాపూర్ ఇంగ్లీష్ మీడియం లో ప్రథమ స్థానం జి. మానస, కల్వకుంట, ద్వితీయ స్థానంకే. అక్షయ్, జడ్పీ హెచ్ ఎస్ (బాలురు )తుప్రాన్,తృతీయ స్థానం బి. కావేరి, జడ్పీ హెచ్ ఎస్ నస్కాల్ రెసిడెన్సియల్ విభాగం లో ప్రథమ స్థానం ఎన్. దశరథ్, రెసిడెన్షియల్ పాఠశాల తూప్రాన్, ద్వితీయ స్థానం కావేరి, టీజి ఎం ఎస్ శంకరంపేట్( =) తృతీయ సంజయ్, రామస్వామి ఎం జె పి హవెలి ఘనపూర్, ప్రైవేట్ పాఠశాలల విభాగం నుండి ప్రథమ కే. సృజన,గీత స్కూల్ చేగుంట ద్వితీయ సాయి కష్యప్,గీత స్కూల్ చేగుంట తృతీయ మహాలక్ష్మి, శ్రీ కృష్ణ వేణి స్కూల్ చేగుంట, గెలుపొందిన విద్యార్థులకు డి ఈ ఓ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించడానికి, పర్యావరణ పరిరక్షణకు మంచి పౌరులకు తీర్చిదిద్దడానికి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఉపయోగపడే విధంగా బోధించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం. ఓ సుదర్శన్ మూర్తి, టిపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కొండల్ రెడ్డి, మెదక్ జిల్లా సోషల్ ఫోరం అధ్యక్షులు తిరునగిరి నర్సింలు , ఫోరం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేఖ, టి పి టి ఎఫ్ యుటిఎఫ్ అధ్యక్షులు యాదగిరి, పద్మారావు, తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, పిఆర్టియు జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ దేవయ్య, సోషల్ ఫోరం సభ్యులు రవిబాబు, సిద్ధిరాములు, శివరాజ్, కృపాకర్ రెడ్డి, సత్యనారాయణ,దేవి సింగ్,శ్రీనివాస్ ,ప్రసాద్ రెడ్డి, సంజీవ్,సాయిలు లింగం,ఆంజనేయులు, స్వరూప రాణి, పోచయ్య, వీరేశం, రఫీ, , రాధ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# కేసముద్రం మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడిగా జోసెఫ్ సురేష్ కార్యదర్శిగా ఖాతా ఫిలిప్





**తొలి అక్షరం/కేసముద్రం జనవరి 4:** మహబూబాద్ జిల్లాకేసముద్రం మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులుగా జోసెఫ్ సురేష్ , కార్యదర్శిగా ఖాతా ఫిలిప్ ఏకగ్రీవంగాఎన్నుకున్నారు, మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఎన్నికలు ప్రతి సంవత్సరం జరగగా ఈ సంవత్సరం మండలంలోని పాస్టర్స్ అందరు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆయన తెలిపారు ,మండలంలో సేవా కార్యక్రమాలు పాల్గొంటూ దేవుని పరిచర్య ఐక్యతగా ఉంటూ చేసేందుకు ఈ కమిటీ నిర్వహిస్తుందని నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే ఏసుప్రభు ఆజ్ఞ మాటలు శిరసా వహిస్తూ ప్రజల్లో ప్రేమ శాంతి సమాధానము ఐక్యత కొరకు ప్రార్థిస్తామని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ కమిటీ పాటుపడుతుందని ఆయన తెలిపారు ఈ కమిటీలు ఉపాధ్యక్షులుగా వల్లందాసు సుధాకర్ సహాయ కార్యదర్శిగా కొండేబోయిన రూబెన్ పాల్ ట్రెజరర్‌గా జల్లె ఇబ్రాయిల్ ముఖ్య సలహాదారులు అప్పల పేతురు, పిల్లి కుమార స్వామి, ఈఎస్ ప్రభు జీవన్, కాగా కమిటీ మెంబర్లు పిల్లి సారంగపాణి ,బానోతు విక్టర్ పాల్ ,వలల కాశీనాథ్ ,కాలేపాక మహేందర్, రిపిక పృథ్వీరాజ్, ఎమ్మెస్ రత్నం ,బిర్రు జకరయ్య, పౌలు ఈసం పెళ్లి పేతురు వడ్లకొండ కిరణ్, విక్టరీ పాల్, జల్లె జోసెఫ్ ,రామ్ సింగ్, రమేష్‌లు పాల్గొన్నారు.

# ఆదమరిస్తే అంతే సంగతి...

● కంటికి కనిపిస్తే కతమే..





**తొలి అక్షరం/దంతాలపల్లి జనవరి 04:** మహబూబాబాద్ జిల్లా, దంతాలపల్లి మండల కేంద్రంలో కోతుల చేష్టలతో విసికి పోతున్న, వ్యాపారులు, సామాన్య ప్రజలు, నివాస గృహాల యజమానులు , ఏమాత్రం ఆదమరిచి ఉన్న కథమే, తినే పదార్థాలు ఏవైనా కూడా కంటికి కనిపిస్తే కథమే మండల కేంద్రంలో వ్యాపారులను, విసిగిస్తున్న కోతుల గుంపు, అమ్ముకునే వాటిల్లో పండ్లు కానీ కూరగాయలు కానీ కొంత శాతం అవే ఎత్తుకుపోయి తింటున్నాయి. పండ్ల కోసం వచ్చి కొనుక్కొని పోదాం అనుకునే వారిలో ఇదే పరిస్థితి ఎదురవుతుంది.చేతుల్లోంచి కవర్లను లాక్కెళ్ళి పోయి తింటున్నాయి. కోతులతో విసిగెత్తిపోతున్న వ్యాపారులు. నివాస గృహాలలో సైతం కోతులు చిన్న పిల్లలను, ముసలి వాండ్లని,తినే పదార్థలు చేతులలో కనబడితే కథమే పిల్లల చేతులను ఒక చేత అదిమిపెట్టి ఇంకో చేతితో ఎత్తుకుపోయి తినేస్తున్నాయి. వీలైతే కరుస్తున్నాయి. ఇండ్లలో చొరబడి విజృంభన చేస్తున్నాయి. ఈ కోతుల బెడద పోయేది ఎప్పుడు అని వ్యాపారులు,అలాగే ఇండ్ల యజమానులు వాపోతున్నారు. అధికారులు స్పందించి ఈ కోతుల బెడద నుంచి కాపాడవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

# పిఆర్సి వెంటనే ప్రకటించాలి: తపస్ నాయకుల డిమాండ్




**తొలి అక్షరం/పాపన్నపేట, జనవరి 4:** ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే పిఆర్సి ప్రకటించాలని తపస్ మండల అధ్యక్షుడు మంగ నర్సింలు డిమాండ్ చేశారు. ఈ మేరకు పాపన్నపేట ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి చేతుల మీదుగా తపస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావలసిన నాలుగు డీఏలను విడుదల చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, కూర్తి వాడ, కొత్తపల్లి హెచ్ఎంలు శ్రీనివాసరావు, దత్తు రెడ్డి తోపాటు తపస్ నాయకులు తులసి రామ్ రాజశేఖర్ దుర్గ ప్రసాద్, ఈగశ్రీనివాస్, కనకారెడ్డి, అనిల్, యాదయ్య, మోహన్ రావు, ఇందిరా, పద్మ, మునవత్ రజిత, లక్ష్మి,అంజా గౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఐసిటియు జిల్లా కార్యదర్శిగా మర్రిపెల్లి మొగిలి



**తొలి అక్షరం/కేసముద్రం జనవరి 4:** ఎంసిపిఐ అనుబంధ అఖిలభారత కార్మిక సంఘాల ఏఐసి టి యు ,మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా కేసముద్రం విలేజ్ కి చెందిన మర్రిపెల్లి మొగిలిని ఎన్నుకున్నారు. కేసముద్రం మండలం అమినాపురంలో నిర్వహించిన సంఘ ఎన్నికల్లో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎఐసిటియు రాష్ట్ర కార్యదర్శి ఎన్.చంద్రశేఖర్ శనివారం ప్రకటించారు. ఈ కమిటీ జిల్లా అధ్యక్షురాలిగా అమినాపురానికి చెందిన ఇరుప ప్రియాంక, ఉపాధ్యక్షులుగా జాటోత్ బిచ్యానాయక్, శివనాగుల శ్రీను, సహాయ కార్యదర్శులుగా ఆరిద్రపు యాదమ్మ, బానోతు సుకిని, కార్యవర్గ సభ్యులుగా అజ్మీరా చందు, మాలోతు ఈరు, వాంకుడోత్ మొగిలి, గుగులోత్ కేశ్యా, గుగులోతు కిషన్, అరకాల స్వామి, వాంకుడోత్ శ్రీను, బోడ శంకర్, గుండు లక్ష్మణ్ లను ఎన్నుకున్నట్లు రాష్ట్ర కార్యదర్శి ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కార్యదర్శి మరిపెల్లి మొగిలి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పెట్రోల్ బంకుల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా యాజమాన్యాలు శ్రమ దోపిడీకి గురి చేస్తున్నాయని ఆరోపించారు. గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు గత ఎనిమిది నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజనం కార్మికులకు ఇచ్చే చార్జీలను ప్రస్తుత ధరలకు అనుగునంగా పెంచాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలని కోరారు. గ్రానైట్ క్వారీల్లో కార్మికుల సంక్షేమం కోసం అనుసరించాల్సిన నిబంధనలు పాటించడం లేదని అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ లకు పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ పర్మినెంట్ చేయాలని కోరారు. ఐకెపి వివోఎలకు తక్కువ వేతనాన్ని ఇస్తున్నారని వారికి వేతనాన్ని పెంచాలని కోరారు. మార్కెట్లలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులు చాలా సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారని, వారిని వెంటనే పర్మినెంట్ చేసి, కనీస వేతనాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నూతన కమిటీ బాధ్యులు ఉన్నారు.

# రికవరీ అయిన ఫోన్లు అందజేత



**తొలి అక్షరం/పాపన్నపేట జనవరి 04:** సెల్ ఫోన్ పోయినా, చోరీకి గురైన వెంటనే స్థానిక ఠాణాలో తక్షణం ఫిర్యాదు చేయాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఇటీవల వివిధ ప్రాంతాలలో సెల్ ఫోన్ పోగొట్టుకున్న మండలానికి చెందిన నలుగురు బాధితుల ఫోన్లు సీఈఐఆర్ వెబ్ సైట్ ద్వారా రికవరీ చేసినట్లు తెలిపారు.శనివారం ఠాణాలో సంబంధితులకు చరవాణీలు అందజేశారు.సీఈఐఆర్ ద్వారా ఇప్పటి వరకు చాలా ఫోన్లు రికవరీ చేసినట్లు పేర్కొన్నారు.ఫోన్ పోయినా వెంటనే స్థానిక ఠాణాలో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# హస్తం గూటికి చేరిన బీఆర్ఎస్ నాయకులు




**తొలి అక్షరం/కేసముద్రం జనవరి 4:** కేసముద్రం మండల కేంద్రంలోని బేరువాడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు శనివారం హస్తం గుటికి చేరారు. మాజీ పిఎసిఎస్ దన్నసరి చైర్మన్ బండారు వెంకన్న ఆధ్వర్యంలో ముదిగిరి చిన్న సాంబయ్య తన అనుచరులతో మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ సమక్షంలో చేరారు. బోడ బాల్య మాజీ వార్డు నెంబర్, బోడ రాజు బీఆర్ఎస్ యువ నాయకులు, బోడ లచ్య మాజీ వార్డు నెంబర్, చిట్టీమల్ల యాకయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, బోడ సురేష్, బోడ వినోద్, వజ్జ రామాంజనేయులు, దారం కుసుమయ్య, బోడ కీమా, తదితరులు పార్టీలో చేరారు.

# ఆపదలో ఉన్న కార్యకర్తలకు అండగా నేను ఉన్న అని వచ్చిన దయన్న

- రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని పరామర్శించిన ఎర్రబెల్లి దయన్న





**తొలి అక్షరం/పెద్దవంగర జనవరి 4:** మండలం లోని చిన్నవంగర గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి బోధపెల్లి రేణుక,అశోక్ కన్వాయి గూడెం గ్రామానికి చెందిన ఈడబోయిన ఐలమ్మ రోడ్డు ప్రమాదంలో చేతులు కాళ్ళు విరిగి ప్రయివేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని ఇచ్చి నా కార్యకర్తలు ఎవ్వరైనా నేను వారికీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటా అన్నారు.బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య. యూత్ అధ్యక్షులు కాసాని హరీష్.స్థానిక మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన

**తొలి అక్షరం/పాపన్నపేట, జనవరి 04:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే ముమ్మరంగా కొనసాగుతుంది. శనివారం మండల కేంద్రమైన పాపన్నపేట తో పాటు అన్నారంలో హౌసింగ్ డి.ఈ యాదగిరి.. ఏ.ఈ విద్యాసాగర్ రావుతో కలిసి ఇళ్ల సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా డి.ఈ యాదగిరి మాట్లాడుతూ సర్వేను పారదర్శకంగా, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు నయీమ్, జగదీష్, వి.ఓ.ఏ వెంకటలక్ష్మి, కారోబార్లు అరవింద్, క్రిష్ణ ఉన్నారు.



## పెద్దపల్లి జిల్లాలో కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్ష...

**- సీఎం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్**



**తొలి అక్షరం/పెద్దపల్లి:** పెద్దపల్లి జిల్లాలో సమగ్ర శిక్ష ఉద్యోగులు వీధులలో బుర్రకథలు చెబుతూ ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు విధులు బహిష్కరించి 26 రోజులుగా దీక్షలు చేస్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం తమ సమస్యలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజీవ్ రహదారిపై రాస్తారోకో నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## కౌన్సిలర్ చొరవతో అమర్చిన నూతన ట్రాన్స్ఫార్మర్



**తొలి అక్షరం/కోరుట్ల జనవరి 4:** మెట్ పల్లి పట్టణంలోని 9వ వార్డు సుల్తాన్ పుర ఏరియా లో గల 100KV ట్రాన్స్ఫార్మర్ లోడ్ ఎక్కువై ఇ బ్బందికి గురి కావడంతో వార్డు ప్రజ లు స్థానిక 9వ వార్డ్ కౌన్సిలర్ మొర పు గంగాధర్ దృష్టికి తీసుకురావ డంతోకౌన్సిలర్ మొరపు గంగాధర్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ దృ ష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే ఏ.డి తో మాట్లాడగా శనివారం సం బంధిత విద్యుత్ శాఖ అధికారులు 160KV నూతన ట్రాన్స్ఫార్మర్ అమర్చారు9వ వార్డులో గల ఉన్న విద్యుత్ సమస్య సంబంధిత కౌ న్సిలర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగానే వెంటనే స్పందించి నూతన ట్రాన్స్ఫార్మర్ అమర్చినందుకు ఏ. డి మనోహర్ కి టౌన్-2 ఏ.ఈ రవి ఏరియా లైన్మెన్ మొగిలయ్య జూని యర్ లైన్మెన్ రత్నాకర్ ల కి అధికా రులకు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజ య్ కి సంబంధిత కౌన్సిలర్ కు వా ర్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## జిందాల్ ఫౌండేషన్ ఉపకార వేతనం అందుకున్న విద్యార్థులు



**తొలి అక్షరం/కోరుట్ల జనవరి 4:** మెట్ పల్లి జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల యందు మొదటి సంవత్సరం చదు వుతున్న పారిపెల్లి కీర్తన మరియు తస్మ య నాజ్ విద్యార్థులకు ఆర్థికంగా వెనుక బడి చదువులో ఉత్తమ ప్రావీణ్యత కన బరిచిన జిందాల్ ఫౌండేషన్ వారి ఉప కార వేతనం వారికి అందజేయడం జరి గింది.ఒకరికి 8400 చొప్పున ఇద్దరికీ చె క్కును కరెస్పాండెంట్ ఇల్లందుల శ్రీని వాస్ వారికి అందజేసి సన్మానం చేసిన అనంతరం వారిని అభినందించారు ఇ ప్పటివరకు కళాశాలలో 54 మందికి ఫౌం డేషన్ ఉపకార వేతన చెక్కులు అందజే య డం జరిగిందని అన్నారుఈ కార్యక్ర మంలో కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివా స్ ప్రిన్సిపాల్ సంతోష్ వైస్ ప్రిన్సిపాల్ రా జు అధ్యాపక బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఎస్టీ కోటాలో ఉద్యోగం సంపాదించిన నకిలీ మహిళపై చర్యలు తీసుకోండి

**- లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు..**

**తొలి అక్షరం/హన్మకొండ:** ఎస్టి లంబాడి కులం పేరుతో దొంగ సర్టిఫికెట్లు సృష్టించి ప్రభుత్వ ఉద్యోగంలో చలామణి అవుతున్న గోపు స్వర్ణలత పై విచారణ జరిపి క్రిమినల్ కేసు నమోదు చేయాలి అని హనుమమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో హనుమకొండ జిల్లా అధ్యక్షులు లావుడియా శ్రీనివాస్ నాయక్. సురేష్ నాయక్. గోవింద నాయక్ పాల్గొన్నారు.



# ఆకతాయిల ఆటలు ఇకా చెల్లు..!!


- **ఆగడాలపై ప్రత్యేక నిఘామహిళల భద్రతకు ప్రతిష్టాత్మకంగా పని చేస్తున షీటీమ్‌లు**
- **ప్రజలకు అందు బాటులోక్యుఆర్ కోడ్ సాంకేతిక పరిజ్ఞానం..**
- **వేధింపులపై నిమిషాల్లో ఫిర్యాదు చేయవచ్చు..**
- **జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్**

**తొలి అక్షరం/నెల్లికుదురు,(మహబూబాబాద్) జనవరి 4:** ఆకతాయిల ఆగడాలు ఇకా చెల్లినట్లేనని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా పరిధిలో ప్రజలకు అందుబాటులో సాంకేతిక పరిజ్ఞానంతో క్యుఆర్ కోడ్ ద్వారా ఉన్న చోటు నుండే వేధింపులపై నిమిషాల్లో పిర్యాదు చేయవచ్చన్నారు.షీ టీమ్ బృందాలు అధికారుల పర్యవేక్షణ లో ఎంతో ప్రతిష్టాత్మకంగా పని వస్తున్నాయని ప్రశంసించారు.కళాశాలలు, పాఠశాలల్లో చదివే విద్యార్థినులు, మహిళలకు భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షీ టీమ్ లు ఆకతాయిలు ఆగడాలకు అడ్డుకట్టు వెస్తునాయని ఇందులో భాగంగానే రద్దీ ప్రాంతాలు, బస్టాండ్లు, విద్యాసంస్థల , దేవాలయాలు పరిసర ప్రాంతాల్లో షీ టీమ్ పోలీసులు మఫ్టీలో ఉంటూ ఆకతాయిలకు చెక్ పెడుతున్నారని మహబూబాబాద్,తొర్రూరు సబ్ డివిజన్ పరిధిలలో షీ టీం పోలీసులు ఆ శాఖ పనితీరుపై బస్ స్టాండ్,రైల్వే స్టేషన్,ముఖ్య కుడలులో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత తరుణంలో మహిళలు అన్ని రంగాల్లో పోటీపడి పనిచేస్తున్నారని తాము పనిచేస్తున్న రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధిస్తున్నారని, అలాంటి వారికి షి టీమ్స్ ఎల్లపుడు అండగా నిలుస్తూ ధైర్యన్ని ఇస్తుందన్నారు.అవగాహన కార్యక్ర మాలు పెంచడం ద్వారా మారుమూల గ్రామీణ ప్రాంత మహిళలు, విద్యార్థినులు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు ధైర్యంగా ముందుకు వస్తారని షీ-టీమ్ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు ప్రజల ఆదరణ పొందుతున్నాయన్నారు. తమకు వచ్చిన ఫిర్యాదులను స్వీకరిస్తూ ఆకతాయిల ఆగ డాలను వీడియో రికార్డ్ చేయడంతో పాటు కొన్ని సందర్భాల్లో కేసులు సైతం నమోదు చేస్తున్నామన్నారు.ఆకతాయిలు వెంటపడి వేధించడంతో పాటు అసభ్యకరంగా ప్రవర్తిస్తే 100, 112,తో పాటు 7901142009,8712656935 వాట్సప్ నంబర్లో సంప్రదించాలని,ఉన్నచోట నుండి ఫిర్యాదు చేయడానికి qr.tspolice.gov.in వెబ్సైట్లోకి లాగిన్ అవ్వడం ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.బస్టాండ్, పాఠశాలలు. కళాశాలలు వద్ద మహిళ లను వేధించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నా మన్నారు. జిల్లా పరిధిలోని పోలీసు స్టేషన్ లలో మహిళల రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పాఠశాలలు, కళాశాలల వద్ద షీ-టీమ్ ఫోన్ నంబర్లు తెలిసేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఆకతాయిల వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు నిర్భయంగా ముందుకు రావాలన్నారు. పిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగు తుందని అన్నారు. 2024 సంవత్సరంలో మహబూ బాబాద్ జిల్లా పరిధిలో షి టీమ్స్ వారి **వివరాలు ఇలా..** షిటీమ్స్ బృందం 1అవగాహన కార్యక్రమాలు - 99,షిటీమ్ సభ్యులు ఇప్పటి వరకు సందర్శించిన ప్రాంతాలు 497టోటల్ పిటిషన్ బిబి76. ఎఫ్ ఐ ఆర్ రిజిస్టర్ చేయించిన కేసులు43రెడ్ హ్యాండెడ్ కేసులు-55 కౌన్సిలింగ్ చేసినవి- 80 మహబూబాబాద్ జిల్లా లో జరిగిన కొన్ని సంఘటనలను చూసినట్లయితే.... జిల్లాలోని మహబూబాబాద్ డివిజన్లో ఒక గ్రామంలో ఒక విద్యార్థి అయిన బాలికను తనకు పరిచయం లేని ఒక వ్యక్తి ఫోన్ చేసి వేదించగా అమ్మాయినీ అట్టి వ్యక్తి నుండి అమ్మాయి కీ బెదిరింపు కాల్స్ రాకుండా చేయడం జరిగింది. తర్వాత ఆ గ్రామంలో మరల ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండటానికి అవగాహన కార్యక్రమం ను నిర్వహించడం జరిగిందన్నారు. బస్టాండ్ ఏరియాలలో విద్యార్థినులను ఈవిటీజింగ్ చేస్తుండగా వారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కౌన్సిలింగ్ చేయడం, కొన్ని సందర్భాల్లో కేసులు చేయించడం కూడా జరిగిందన్నారు.జిల్లా కేంద్రంలోని కొన్ని ఏరియాలలో, సినిమా థియేటర్ పరిసర ప్రాంతా లలో ఉండే యువత చెడు అలవాట్లకు ముఖ్యంగా గంజాయి మత్తుకు బానిస అవు తున్నారని. చదువు కోవాల్సిన వయసులో మైనర్లు ఈ విధంగా దొంగతనాల కు పాల్పడడం, పదార్థాలకు బానిసవ్వడం, మహిళలపై వేధింపులకు పాల్పడటానికి వెనుకాడటం లేద న్నారు.ఇటువంటి వాటి గురించి కాలేజీలు, హాస్టల్ లు,గ్రామా లలో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.




# రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా గందె సురేష్ గుప్తా ఎన్నిక

- **జిల్లా అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం చేయనున్న గందె సురేష్ గుప్తా**
- **రేపు హైదరాబాద్ చంపాపేటలోని సామ సరస్వతి గార్డెన్ లో ప్రమాణ స్వీకారోత్సవం**
- **ప్రమాణస్వీకారంకి హాజరుకానున్న తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు డి శ్రీధర్ బాబు, రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ గుప్త**
- **జిల్లా, రాష్ట్ర నాయకులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు తప్పకుండా హాజరు అవ్వాలని కోరిన సంఘం నాయకులు**



**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్04:** రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా షాద్ నగర్ పట్టణానికి చెందిన గందే సురేష్ గుప్తా అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో హైదరాబాద్ చంపాపేటలోని సామ సరస్వతి గార్డెన్ లో రేపు ఉదయం 10:30 గంటలకు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారో త్సవం జరుపనున్నారు. ఈ కార్యక్రమం రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం, యువజన సంఘం, మరియు వాసవి సేవాదళ్, రాజకీయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని సంఘం సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మరియు పరిశ్రమ మరియు వాణిజ్య శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరు కానున్నారు. మరియు సభా ప్రారంభకులుగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ మరియు ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తాడేపల్లి వెంకటేశం గుప్తా హాజరు కానున్నారు.ఎన్నికల్లో గెలుపొందిన నూతన కార్యవర్గ సభ్యులకు ఆర్యవైశ్య సంఘం సభ్యులు అభినందనలు తెలియజేశారు. అయితే ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి జిల్లా మరియు రాష్ట్ర నాయకులు అదేవిధంగా ఆర్యవైశ్య సంఘం ముఖ్య నాయకులు సభ్యులు తప్పకుండా హాజరు అవ్వాలని నూతనంగా ఎన్నికైన సభ్యులు కోరడం జరిగింది.

## ఘనంగా లిటిల్ ఫ్లవర్

# హైస్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు








**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూరు ప్రతినిధి(సాంబ),జనవరి4:** ఘనంగా లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ సిల్వర్ జూబ్లీ 25 వసంతాల వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి దంపతులు,ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా డాక్టర్ రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను కూడా నిర్వహించారు.లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ స్థాపనకు 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా,స్కూల్ అధ్యాపకులు, విద్యార్థులు, కలిసి వేడుకలను జాతీయ పండుగలా జరుపుకున్నారు.స్కూల్ అభివృద్ధికి కృషి చేసిన టీచర్లకు స్టాఫ్‌కు ప్రత్యేక సత్కారాలు జరిపారు. విద్యార్థుల సంగీత ప్రదర్శనలు, నృత్యాలు నాటకాలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్కూల్ పురాతన విద్యార్థులు వారి అనుభవాలను పంచుకోవడం ద్వారా వేడుకలకు మరింత గొప్పతనం చేకూర్చారు.సిల్వర్ జూబ్లీ వేడుకల వేదికపై డాక్టర్ రాజేందర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని అధ్యాపకుల బృందం కేక్ కట్ చేయడం జరిగింది.విద్యార్థులు ఆహూతులు పుష్పగుచ్ఛాలతో డాక్టర్ రాజేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.....లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ తన 25 ఏళ్ల ప్రయాణంలో అనేక ప్రతిభావంతుల జీవితాలను తీర్చిదిద్దింది. ఇలాంటి స్కూల్ అభివృద్ధికి మా పూర్తి సహకారం ఉంటుంది అన్నారు.డాక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.....మీ అందరి ప్రేమ,ఆశీర్వాదాలు నా జీవితానికి ప్రేరణ.విద్యారంగ అభివృద్ధికి నా వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుంది అన్నారు.ఈ వేడుకలు విద్యారంగం ప్రాముఖ్యత సేవా దృక్పథం ను మరింత విస్తృతంగా చాటిచెప్పాయి.సిల్వర్ జూబ్లీ వేడుకలు విద్యార్థుల స్ఫూర్తికి కొత్త ఊతం ఇచ్చినట్లు నిలిచాయి. డాక్టర్ రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు, విద్యారంగానికి అంకితం చేయడం సమాజంలో ఆదర్శప్రాయంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు,పార్టీ శ్రేణులు,పాఠశాల బృందం,విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.



# ఘనంగా ప్రముఖ వైద్యులు డా.హనుమండ్ల రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి(సాంబ), జనవరి4:** తొర్రూర్ మండలం చెర్లపాలెం గ్రామంలో డా.హనుమండ్ల రాజేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని,చెర్లపాలెం పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఝాన్సీ డా.రాజేందర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం,పాఠశాలలో విద్యా రంగంలో ప్రతిభ చూపిన విద్యార్థిని, విద్యార్థులను ఎంపిక చేసి వారికి నగదు బహుమతులు అందించారు.ఈ ప్రోత్సాహం విద్యార్థుల్లో మరింత ఆసక్తిని పట్టుదలను పెంచేలా మారింది.ఈ సందర్భంగా డా.రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.... విద్య ప్రాధాన్యతను అవగాహన చేస్తూ,విద్యార్థుల అభ్యున్నతి కోసం ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలను నిర్వహించడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు.పాఠశాల అభివృద్ధికి తమ పూర్తి సహాయాన్ని అందిస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.....చెర్లపాలెం పాఠశాల విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు అందించేందుకు సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామస్తులందరూ విద్యకు ప్రాముఖ్యత ఇవ్వాలని, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.సమాజ అభివృద్ధిలో విద్యకు మించి మరో సాధనం లేదని గుర్తు చేశారు.పాఠశాల విద్యార్థులు తాము సాధించిన విజయాలను కుటుంబ సభ్యుల,గ్రామస్థుల సమక్షంలో ప్రదర్శించారు. విద్యార్థులకు బహుమతుల రూపంలో డా.రాజేందర్ రెడ్డి వారికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు.గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారు.ఈ కార్యక్రమం గ్రామంలో విద్యకు ప్రాధాన్యతనిచ్చే ఒక శుభ ప్రారంభంగా నిలిచింది.డా. రాజేందర్ రెడ్డి జన్మదినాన్ని ఇలాంటి మంచి కార్యక్రమాలతో జరుపుకోవడం గ్రామస్తులకు స్ఫూర్తిని ఇచ్చింది.

# ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో డాక్టర్ హనుమాడ్ల రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూరు(సాంబ), జనవరి4:** తొర్రూర్ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో డాక్టర్ హనుమాడ్ల రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను తునం శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన పట్టణ నాయకులు.డాక్టర్ హనుమాడ్ల రాజేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా తొర్రూర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పెద్దఎత్తున కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి శుభాకాంక్షలు తెలిపిన పట్టణ ప్రజాప్రతినిధులు,నాయకులు.డాక్టర్ రాజేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించగా ఈ వేడుకల్లో డాక్టర్ హనుమాడ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి,ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దంపతులు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేక్ కటింగ్ చేయడంతో పాటు, అన్నదాన కార్యక్రమాన్ని కూడా విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం సజావుగా నిర్వహించినందుకు తూనం శ్రవణ్ ని డాక్టర్ రాజేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమం ప్రజలలో మంచి స్పందనను పొందడమే కాకుండా,సేవా కార్యక్రమాల ప్రాముఖ్యతను చాటిచెప్పింది.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు,పార్టీ శ్రేణులు,సీనియర్ నాయకులు,యూత్ నాయకులు, మహిళా నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే హైటెక్.... కాలనీలలో మురికి కంపు

- ఇండ్ల మధ్యన బావి.. భయం భయం కాలనీ వాసులు
- ట్యాక్స్‌లకు మాత్రం కట్టాలి...సమస్యలు మాత్రం పట్టవా?
- మున్సిపాలిటీ సిబ్బంది,అధికారులపై మండిపడుతున్న కాలనీ ప్రజలు

**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్04:** కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామంటారు కానీ తీరా చూస్తే ఇక్కడ అదేం కనిపించడం లేదనే చెప్పాలి.గత ప్రభుత్వంలో పాలకులు గానీ అధికారులు గానీ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఎన్నో కోట్లు నిధులు మంజూరు చేసింది అని కొన్ని బ్యాచ్ మీడియా కొట్టిన భజన అంతా ఇంతా కాదు,ఏకంగా మున్సిపాలిటీకి అవార్డులు,రివార్డులు కూడా ఇవ్వడం కూడా జరిగిందనే చెప్పుకోవచ్చు. అయితే ఇక్కడ అబ్బే అదేం జరగనట్లే ఉంది ఈ పరిస్థితి చూస్తే మనందరికి. మన షాద్ నగర్ మున్సిపాలిటీలోని హైటెక్ కాలనీలోకి ఒకసారి వెళ్తే అభివృద్ధి ఎంత జరిగింది, ఎలా జరిగిందో చూడొచ్చు...డ్రైనేజీలు లేకపోవడం వల్ల ఇండ్ల నుండి మురికి నీరు నేరుగా రోడ్లపైకి రావడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇక్కడ ఇంకో వింత ఏంటంటే ఇండ్ల మధ్యన పురాతన బావి ఉండటంతో అందులో నుంచి విషసర్పాలు రావడం వల్ల అటు కాలనీ వాసులకు,ఇటు దారిన వెళ్లే వారు కూడా భయందోళనలకు గురి కావడం జరుగుతుందని చెబుతున్నారు.తద్వారా ఇంట్లో ఉండాలంటే భయం వేస్తుందని కాలనీ వాసులు చెబుతున్నారు.ఇదిలా ఉంటే ప్రతి నెల ఇంటీ ట్యాక్స్ ల కోసం మాత్రం మున్సిపాలిటీ సిబ్బంది, అధికారులు వస్తారు,కానీ ఇక్కడ ఉన్న సమస్యలు,ఇబ్బందులు ఏనాడూ పట్టించుకున్న పాపనా పోలేదని ఆరోపిస్తూన్నారు కాలనీ ప్రజలు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి హైటెక్ కాలనీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుకుంటూన్నారు.



# పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) జనవరి 4:** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండి చనిపోయిన కార్యకర్తల కుటుంబాలకు 2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పడే ప్రతి కార్యకర్త ఇబ్బంది పడకూడదని ముందు చూపుతో కెసిఆర్ దేశంలోనే మొట్ట మొదటి సారిగా కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడంలో భాగంగా వారికి ఇన్సూరెన్స్ కల్పించి అండగా ఉన్న ఏకైక పార్టీగా బిఆర్ఎస్ పార్టీ ని నిలిపారు.అందులో భాగంగానే శనివారం తొర్రురు మండలం జీకేతండ గ్రామానికి చెందిన అజ్మీర్ కుమార్, వెంకటాపురం గ్రామానికి చెందిన గుండాల నర్సయ్య కుటుంబాలకి నేడు 2 లక్షల రూపాయలు చెక్కులు అందజేశారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, మాజీ జెడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్, వి రామచంద్రయ్య శర్మ, ఈదురు ఐలయ్య, తొర్రూర్ మండల మరియు పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శులు నల మాస ప్రమోద్ ,కుర్ర శ్రీనివాస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కాలు నాయక్, మాజీ కోఆప్షన్ ఎస్ కే అంకుష్, రాయిశెట్టి వెంకన్న ,కర్నే నాగరాజు, ఫాక్స్ డైరెక్టర్ జనార్దన్ రాజు, లేగల వెంకటరెడ్డి, చకిలేలా మణిరాజ్, మయూరి వెంకన్న, తూర్పాటి రవి, ఆశయ గుగులోత్ రమేష్, జాటోత్ సురేశ్ ,భూక్యా అరుణ్, చెట్టుపల్లి సోమయ్య, వెంకటాపురం గ్రామ మాజీ సర్పంచ్ శ్రీలం లింగన్న గౌడ్, వీరారెడ్డి ,రాంబాబు గుండాల రంజిత్ ,భానోత్ అశోక్ ,తొర్రూర్ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు యర్రం రాజు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా స్నేహ నివాసంలో డాక్టర్ రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూరు ప్రతినిధి(సాంబ), జనవరి4:** తొర్రూర్ పట్టణంలోని స్నేహ నివాసం అనాథ చిన్నారుల ఆశ్రమంలో డాక్టర్ హనుమాడ్ల రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎంతో ఆత్మీయంగా ఆనందభరితంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా, పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రాజరామ్మోహన్ రెడ్డి దంపతులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు ఈ వేడుకలో పాల్గొన్నారు.డాక్టర్ రాజేందర్ రెడ్డి,స్నేహ నివాసంలోని చిన్నారులతో కలిసి పెద్ద కేక్ కట్ చేసి,వారి ఆనందాన్ని పంచుకున్నారు. పిల్లలు పాడిన పాటలు, అందించిన శుభాకాంక్షలు వేడుకకు మరింత ప్రత్యేకతను తీసుకువచ్చాయి. ఆశ్రమంలోని చిన్నారులు, సిబ్బందికి ప్రత్యేక ఆహారం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా డా.రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఇలాంటి వేడుకలు చిన్నారుల సంతోషానికి దోహదపడటమే కాకుండా,వారికీ జీవితంపై విశ్వాసం కలిగిస్తాయి.ఈ సంతోషాన్ని మీ అందరితో పంచుకోవడం నా గౌరవంగా భావిస్తున్నాను అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.....ఈ వేడుకల ద్వారా పిల్లల జీవితాల్లో చిరునవ్వులు చూస్తున్నాం అని,స్నేహ నివాసం అభివృద్ధికి తన పూర్తిస్థాయి మద్దతు ఉంటుందని, అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.స్నేహ నివాసం వారు పిల్లలకు సౌసాచాలం కావాలని అడగగా వెంటనే స్పందించి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్ట్ ద్వారా కటిస్తాం అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.